
సాక్షి పల్నాడు

బుధవారం । 13 । మార్చి । 2024



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6500, గరిష్ట ధర రూ.8100, మోడల్ ధర రూ.7200 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 514.00 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



బెల్లంకొండ: కొండపై ప్రతిష్టించిన వేంకటేశ్వరునికి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిష్ట జరిగి 16 రోజులు పూర్తయిన సందర్భంగా పూజలు చేసినట్టు ఆలయ కమిటీ వెల్లడించింది.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (బుధ)	సహరి (గురు)
గుంటూరు	6.23	5.01
చిలకలూరిపేట	6.26	5.01
బాపట్ల	6.23	5.01

సంక్షేమ అజెండా రెపరెపలు

- వాడవాడలా వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ
- వైఎస్సార్ విగ్రహాల వద్ద నివాళి
- పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు

నాడు..

స్తబ్దతకు, అహంకారానికీ
అసమర్థ పాలనకు ప్రతీక..
వైఎస్సార్ మరణంతో.. అహంకార
పాలన కక్షకట్టింది..
అడుగడుగునా అవమానాలు..
ప్రతిపక్షాలతో కలిసి కుట్రలు కుతంత్రాలు..
అధికార కుట్రలను ఎదుర్కొంటూ..
తండ్రి ఆశయాలు నెరవేర్చేందుకు..
ఒంటరిగా మొదలైన ఓదార్పుయాత్ర..
అలా మొదలైన ప్రస్థానం..

నేడు

బక్కచిక్కిన ఎడ్లు వెంటరాగా నాగలి
భుజాన వేసుకుని పొలం వెళ్తున్న రైతుకు
అండగా రైతు భరోసాతో నేనున్ననంటూ..
పండుటాకుల చేయి పట్టుకుని ఆసరాగా..
పేదల సొంతింటి కల నెరవేర్చి..
కాలనీలు నిర్మించి..
చేతివృత్తులకు చేయూతనిస్తూ..
గాంధీజీ స్వప్నం గ్రామ సచివాలయాల్లో
చూపిస్తూ..
కార్పొరేట్ కబంధ హస్తాలలో బంధీ అయిన
చదువుల 'సరస్వతి'ని పేదలకు చేరువ చేస్తూ..
పేదలకు కార్పొరేట్ వైద్యంతో ఆరోగ్య రక్ష..
నవరత్నాలతో ఆనందాలు కురిపిస్తూ..
అవ్వాతాతలకు ఇంటి పెద్దకొడుకుగా..
అక్కచెల్లెమ్మలకు అన్నగా..
చిన్నారులకు మేనమామగా..
అన్ని వర్గాలకు అందరించే అన్నయ్యగా..
నేడు లక్షలాది కుటుంబాలు వెంట రాగా
విశ్వసనీయతకు ప్రతీకగా..
సంక్షేమ శిఖరాన వైఎస్సార్ సీపీ జెండా
రెపరెపలాడుతోంది..
ఊరూవాడా మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ
ఆవిర్భావ దినోత్సవంతో సందడి నెలకొంది..



మాచర్ల పట్టణంలో దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, లోక్‌సభ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, యువజన విభాగం నాయకుడు పీవీఆర్

సాక్షి, నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పల్నాడు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని నేతలు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ నరసరావుపేట పార్లమెంట్ సమన్వయకర్త పి.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు పూర్తిగా అండగా నిలుస్తూ ముందుకెళ్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని చెప్పారు. సమష్టిగా ఎన్నికల్లో పనిచేసి సీఎం వైఎస్ జగన్‌ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. మంగళవారం మాచర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ ప్రాంతంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ పీఆర్‌కే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందన్నారు. అందులో భాగంగానే సంక్షేమ పథకాలు ఒక వైపు అమలు చేస్తూ మరోవైపు అభివద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. ఇంత చేసినా ప్రతిపక్షాలు ఏదో రకంగా తమకున్న ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. రాబోయే 2024 ఎన్నికల్లో జగనన్నను అధికారంలో తీసుకురావాలని కోరారు.

- వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సం క్రోసూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ పార్టీ జెండాను ఎగురు వేసి జెండా వందనం చేశారు. అదేవిధంగా నాలుగురోడ్ల సెంటర్‌లోని మహానేత వైఎస్‌రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- వినుకొండ పట్టణంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొల్లా పార్టీ జెండా ఎగురవేసి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.
- సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పోతుల సునీత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, పరిపాలన సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకుందామని పిలుపునిచ్చారు.
- చిలకలూరిపేట పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు.
- దాచేపల్లి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కష్ణారెడ్డి ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. టీజీవీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.



వినుకొండ పట్టణంలోని కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే బొల్లా నివాళి



క్రోసూరు సెంటర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నంబూరు

నరసరావుపేటలో

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం ఓ చరిత్ర అని, మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ శ్రేణులు సమాయుత్తం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పార్టీ 14వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు మంగళవారం నరసరావుపేటలోని ప్రకాష్‌నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల జయ జయ ధ్వానాల మధ్య పార్టీ జెండా ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆనాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచంలో పవర్‌ఫుల్ లేడీగా పిలువబడే సోనియాగాంధీని ఎదిరించి, దీని ప్రభావంతో జైలుకు వెళ్లి 3,648కిలోమీటర్ల పాదయాత్ర చేసి 2019లో అధికారంలోకి వచ్చారన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి పేదవాడికి న్యాయం జరిగిందనటం వాస్తవమన్నారు.



స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట సమన్వయకర్తగా కావటి



సాక్షి, నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా కావటి మనోహర్ నాయుడుని నియమిస్తున్నట్టు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కావటి మనోహర్ నాయుడు ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ మేయర్‌గా ఉన్నారు. గతంలో పెదకూరపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా కూడా పనిచేశారు.

రేపు జాబ్ మేళా


లక్ష్మీపురం: గుంటూరు జిల్లా ఉపాధి కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 2 గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి కె.రఘు మంగళవారం తెలిపారు. జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. గ్రీన్‌టిక్ ఇండస్ట్రీస్, కొయా కన్సల్టింగ్, హెటిరో డ్రగ్స్, నియోన్ లెన్స్, మణిపురం, ఆదిత్య బిర్ల క్యాపిటల్స్, ఆరబిందా, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ సంస్థ వారు ప్రత్యేకంగా ఈ జాబ్ మేళాలో హాజరతారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్, బి.టెక్, డిగ్రీ, ఎంబిఏ, ఎంసీఏ వరకు విద్యార్హత, 18–35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు అని తెలిపారు. అభ్యర్థులు వారి బయోడేటా, రెస్యూమ్, విద్యార్హత, ఆధార్ పత్రాల జిరాక్స్ కాపీలు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూలకు గుజ్జనగుండ్ల సర్కిల్ వద్ద గల జిల్లా ఉపాధి కార్యాలయంకు హాజరు కావల్సిందిగా తెలిపారు. ఇతర వివరాలకు 9652065235, 9052438392 నంబర్లకు సంప్రదించాల్సిందిగా తెలియజేశారు.

పాడుపు, పరపతి సహకార సంఘం అడ్‌హాక్ కమిటీ



నరసరావుపేట: జిల్లా పొదుపు, పరపతి సహకారం సంఘ అడ్‌హాక్ కమిటీని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ నియమించారు. కలెక్టరేట్‌లో కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా నియమితులైన డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్‌కు మంగళవారం నియామకపత్రం అందజేశారు. ఈ కమిటీకి కార్యవర్గ సభ్యులుగా డీఆర్వో కె.వినాయకం, ఏపీఎంఐపీ పీడీ ఆంజనేయులు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రాజానాయక్, ప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ సుబ్బారాయుడు, మార్కెటింగ్‌శాఖ ఏడీఏ సూర్యప్రకాష్‌రెడ్డి నియమితులయ్యారు.

గతిశక్తి కార్గో టెర్మినల్ ప్రారంభం



దాచేపల్లి: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వర్చువల్‌గా గతిశక్తి కార్గో టెర్మినల్ రైలు మార్గాన్ని మంగళవారం ప్రారంభించారు. తుమ్మలచెరువు రైల్వే స్టేషన్ నుంచి పెదగార్లపాడు గ్రామ సమీపంలోని చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ వరకు కార్గో టెర్మినల్ నిర్మించారు. ఢిల్లీ నుంచి వర్చువల్‌గా మోదీ ఈ మార్గాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డీజీఎం సీహెచ్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా పది వందేభారత్ రైళ్లు, గతిశక్తి కార్గో టెర్మినల్స్‌ని ప్రధాని మోదీ ప్రారంభించారని చెప్పారు. కార్యక్రమంలో ఏడీఈఎస్ టీవీ కృష్ణయ్య, ఏడీఈ ఎల్.శ్రీరాములు, ఫ్యాక్టరీ జాయింట్ ప్రెసిడెంట్ సీహెచ్ సీతారాములు, హెచ్‌ఆర్ హెడ్ బీబీఆర్ రాజు, లాజిస్టిక్ హెడ్ పీఎస్ ప్రేమ్‌కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ షేక్ అన్వర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియకు సర్వసన్నద్ధం

- 32,540 ఓటరు దరఖాస్తులు పరిష్కరించాం
- జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: ఇప్పటి వరకు సక్రమంగా 32,540 ఓటరు దరఖాస్తులను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ వెల్లడించారు. ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో మంగళవారం విలేకరు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సన్నద్ధత ప్రారంభమైన జనవరి 22 నుంచి ఇప్పటి వరకు ఫారం 6,7,8 అన్నీ కలిపి 56,052 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 13,255 తిరస్కరించినట్లు పేర్కొన్నారు. బీఎల్‌ఓల దగ్గర 7,263 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. సహజంగా పెండింగ్ ఉన్న 800 అప్లికేషన్లు వారం రోజులు లోపు సరిచూసి సెలెక్ట్ చేయడమా, తిరస్కరించటమా అనేది జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. ఈ పరిస్థితి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముందు రోజు వరకు ఉంటుందని వివరించారు. 18 ఏళ్లు ఆపైబడిన వారు సంబంధిత రికార్డుల ప్రకారం బీఎల్‌ఓలకు దరఖాస్తు చేసుకుంటే ఓటు హక్కు కల్పించబడుతుందని అన్నారు.

సిబ్బందికి అవగాహన

ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి అన్ని శాఖలకు చెందిన సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల పోలింగ్ తేదీ, 'కోడ్ ఆఫ్ కండక్ట్' ఇచ్చే సమయానికి జిల్లాలో 28 మండలాలకు సంబంధించి ఎంపీడీఓలతో 34 ప్రత్యేక టీములు, మైక్రో అబ్జర్వర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ తీరు రికార్డు చేసేందుకు ఏడు పోలీస్ టీముల ద్వారా వీడియో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 33 ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఇప్పుడు అనేక రకాల యాప్‌లను ఎలక్షన్ కమిషన్ అందుబాటులో తెచ్చిందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కంట్రోల్ రూమ్, జాయింట్ కలెక్టర్ చాంబర్ ఎదురుగా డి.డి. ఐఅండ్‌పీఆర్, మీడియాకు ఒక రూమ్ కేటాయించినట్లు వెల్లడించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పందన హాలులో ఎలక్షన్ అబ్జర్వర్ పేరుతో ప్రత్యేకంగా 24 గంటలు పని చేసే విధంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎలక్షన్ సామగ్రి మొత్తం జిల్లాకు చేరుతుందని, ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు 130 శాతం అదనంగా జిల్లాకు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



కలెక్టరేట్‌లో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, పక్కన డీఆర్వో వినాయకం

ఎన్నికలు ప్రశాంతంగా..

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ శివశంకర్ కోరారు. ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని, బీఎల్‌ఓలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఎన్నికల సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

సీ-విజిల్ యాప్

నోటిఫికేషన్ విధులైన తర్వాత సీ–విజిల్ యాప్ అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ డౌన్‌లోడు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని, యాప్ ద్వారా వచ్చే సమస్యలను వంద నిమిషములు లోపల అడ్రస్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత ఓటింగ్‌పై అవగాహన పెంచుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం ఉన్నారు.

గీతాంజలి స్మృతిలో కొవ్వొత్తుల ర్యాలీ

తెనాలిరూరల్: గీతాంజలి అనే పేదింటి మహిళను టీడీపీ, జనసేన రాబందులు పొట్టబెట్టుకున్నాయని వైఎస్సార్ సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న ట్రోలింగ్‌తో మనస్తాపం చెంది తెనాలికి చెందిన గొల్తి గీతాంజలి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం సాయంత్రం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గీతాంజలి భర్త బాలచంద్రతో కలసి వారి ఇంటి వద్ద నుంచి కొత్త వంతెన వరకు ర్యాలీ నిర్వహించారు. మృతురాలి కటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీలు పోతుల సునీత, వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సీపీ సోషల్‌మీడియా, మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ బి.నాంచారమ్మ, ప్రసాదం బాలగురవమ్మ, కావేటి నిర్మల ఈశ్వర్ పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీలో ఎంపీ నందిగం, ఎమ్మెల్యే అన్నాబత్తుని, ఎమ్మెల్సీలు సునీత, కల్యాణి, గీతాంజలి భర్త

జగనన్న కృషితోనే వరికపూడిశెల

- 70 ఏళ్ల కలను సాకారం చేసిన వైఎస్సార్ సీపీ
- సీఎం వైఎస్ జగన్ కృషితో అనుమతులు
- చంద్రబాబు, లోకేష్‌లు శంకుస్థాపనలతో మోసం చేశారు
- పనులు మొదలుపెడితే ఇంకా అనుమతులే లేవు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారు
- ప్రభుత్వ విప్ పీఆర్కే, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

సాక్షి, నరసరావుపేట: వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి ఎనలేనిదని ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం వజ్రాలపాడు తండాలో ప్రాజెక్టు పనులనువైఎస్సార్ సీపీ లోక్‌సభ సమన్వయకర్త అనిల్ కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలతో కలసి మంగళవారం పరిశీలించారు. పనులు నిర్విఘ్నంగా సాగాలని పూజలు చేశారు. అనంతరం సభలో పీఆర్‌కే మాట్లాడుతూ... మాచర్ల, వినుకొండ, యర్రగొండపాలెం నియోజకవర్గాలకు 1.25 లక్షల ఎకరాలకు నీరు అందించే కీలకమైన వరికపూడిశెల నిర్మాణం జరగాలని 1950 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. చంద్రబాబు తన సీఎంగా ఉండగా 1996లో, లోకేష్ 2014లో ఒకసారి శిలాఫలకాలను వేసి మోసం చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అనుమతులు కేంద్రం నుంచి మాత్రం తీసుకురాలేదని విమర్శించారు. అసెంబ్లీలో ఈ అంశంపై నేను మార్చి 6, 2017లో ప్రశ్నించగా వరికపూడిశెల నిర్మాణం సాధ్యపడదని, అటవీ అనుమతులు సాధించలేమని, ప్రాజెక్టు ముగిసిన అంశమని సమాధానం ఇచ్చారని గుర్తు చేశారు. డబ్బులకు రాజకీయాలు చేస్తున్న జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శిస్తున్నాడని, వాళ్ల అమ్మ ఎమ్మెల్యేగా, చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో అటవీ అనుమతులు ఎందుకు సాధించలేకపోయాడు చెప్పాలని డిమాండ్ చేశారు. మా ప్రభుత్వంలో తొలిదశ పనులకు రూ.340 కోట్ల టెండర్ పూర్తి చేసి మేఘా కంపెనీ పనులు చేస్తున్నారని, ఆరు నెలల్లో తొలిదశ పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు.

జగన్ ఫొటోతో గెలిచి మంచి పనులు చేయగలిగాం...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో రావడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఓటు వేసి తమను గెలిపించారని, ఆ పదవులతోనే నాలుగు మంచిపనులు చేశామని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. అంతమాత్రనా ఆ క్రెడిట్ మాదే అని ఎవరైనా అనుకొంటే అవివేకమన్నారు. జగనన్న చలువతోనే వరికపూడిశెల ప్రాజెక్టు అనుమతులు సాధించామన్నారు. దీన్ని కొంతమంది నేనే చేశాను అని ఓ ఆణిముత్యం ప్రచారం చేసుకుంటోందని ఎద్దేవా చేశారు. పార్టీ మారిన ఆ వ్యక్తి ఏమో తానే అన్ని అనుమతులు తెచ్చాను అంటాడు, ఆయన చేరిన టీడీపీ నేమో ప్రాజెక్టుకు ఇంకా అనుమతులు లేవు అంటారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావాలన్నారు. ఓ ఎంపీ చెబితే ఢిల్లీలో ఎవరూ వినరని, జగనన్నకు లోకసభలో ఉన్న 22 మంది ఎంపీల బలంతోనే అన్ని పనులు సాధించామన్నారు. సిద్ధం సభ విజయంతో టీడీపీకి మైండ్ దొబ్బిందన్నారు.



వరికపూడిశెల పైప్‌లైన్ పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్



పొక్లెయిన్‌పై మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, చిత్రంలో పీఆర్కే, బొల్లా

ప్రతిపక్షాలకు విమర్శలకు ఇదే సమాధానం...

వరికపూడిశెలలో పనులు జరగడంలేదని, అనుమతులు లేవని ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయి, వారికి ఇక్కడ జరుగుతున్నపనులే సమాధానమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా జగనన్న చేసిన కరువు ధర్నాలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు పనులు చేపడుతున్నాడన్నారు. ఈ ప్రాజెక్టు అనుమతులు తేవడంలో అనిల్‌కుమార్‌యాదవ్ కృషి కూడా ఎంతో ఉందన్నారు. జగనన్న ప్రభుత్వ చేసిన మంచిని కొంతమంది తానే చేశానని క్లెయిమ్ చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాచర్ల నాయకులు సాయి మార్కండేయరెడ్డి, చలమారెడ్డి పాల్గొన్నారు.

కారకులకు కఠినంగా శిక్ష పడాలి

గీతాంజలి భర్త గొల్తి బాలచంద్ర

తెనాలి: తమకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని గీతాంజలి భర్త గొల్తి బాలచంద్ర స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం తనను పరామర్శించటానికి వచ్చిన రాష్ట్ర మంత్రి విడదల రజిని, ఎంపీ నందిగం సురేష్, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ సజ్జల భార్గవ, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, వరుదు కళ్యాణితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటి స్థలం రావటంతో తానెంతో పొంగిపోయిందని గీతాంజలి గురించి చెప్పారు. ఆ ఆనందం పట్టలేక కుటుంబానికి జరిగిన మేలును ఎవరో అడిగితే చెప్పింది. అది సోషల్ మీడియాలో వచ్చింది. ఒకరోజు రాత్రంతా ఫోన్ చూస్తూ ఉండటాన్ని చూశాను. ఇక్కడే ఒక ప్రైవేటు స్కూల్లో టీచర్‌గా జాబ్ వచ్చింది తనకు. అందుకోసం ఏదైనా తయారవుతుందేమోనని అనుకున్నా...తర్వాత ఎందుకో అనుమానం వచ్చి ఫోన్ తీసుకుని చూశాను. రెండు పోస్టులు చూడగానే నాకు చాలా బాధనిపించింది. చూడలేక వదిలేశాను. వందల కామెంట్లు వచ్చాయి. అవన్నీ చూస్తూ ఎంతో బాధపడి వుంటుంది, చివరికిలా చేసుకుంది. సంతోషం వచ్చినా, బాధనిపించినా తట్టుకోలేని మనస్తత్వం. ఎవరికీ ఇలాంటి బాధ రాకూడదు. గీతాంజలి మరణానికి కారకులకు కఠినంగా శిక్ష పడాలి. ఇంకో కుటుంబం తమలా వీధినపడకూడదని స్పష్టంగా చెప్పారు.

క్లుప్తంగా

హోంగార్డు భార్యకు ఆర్థిక సాయం

రూ.5లక్షల నగదు చెక్కు అందజేసిన ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి



నరసరావుపేట: అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డు కుటుంబానికి తమ ఒక్కరోజు వేతనాన్ని అందించి, అండగా నిలిచిన హోంగార్డులు అభినందనీయులని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పిడుగురాళ్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గతేడాది అనారోగ్యంతో మృతిచెందిన హోమ్ గార్డు సీహెచ్ మరియదాసు భార్య రత్నకుమారికి రూ.5లక్షల నగదు చెక్కును ఆర్థిక సాయంగా ఎస్పీ అందజేశారు. ఏఆర్‌డీ ఎస్పీజీఎం గాంధీ, ఆర్ఐ ఎస్.కృష్ణ ఉన్నారు.

15న వినుకొండలో మినీ జాబ్ మేళా

నరసరావుపేట ఈస్ట్: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో డిపార్ట్ మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15న వినుకొండలోని ఏపీ ఎస్ఏసీడీసీ స్కిల్ హబ్ ఎస్‌జీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సంజీవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ఇన్నో సోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రదక్షణ ఫిన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ పూర్తిచేసిన 35 సంవత్సరాల వయస్సు లోపు గల నిరుద్యోగులు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని తెలిపారు. వివరాలకు డి.జానీబాషా 99512 14919, ఎం.వీరాంజనేయులు 91602 00652 నెంబర్లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

డాక్టర్ షమ సుల్తానాకు బిజినెస్ నెట్‌వర్క్ అవార్డు

గుంటూరు మెడికల్: గుంటూరుకు చెందిన సీనియర్ గైనకాలజిస్ట్, హోప్‌విన్ హాస్పటల్స్ అధినేత డాక్టర్ షమ సుల్తానాకు బిజినెస్ నెట్‌వర్క్ అవార్డు లభించింది. ఉమెన్స్ డేను పురస్కరించుకుని గుంటూరులో వెల్‌కమ్ హోటల్‌లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో సిగ్నరోస్ సంస్థ వారు అతి తక్కువ ఫీజుకే కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తున్నందుకు డాక్టర్ షమ సుల్తానాకు అవార్డు అందజేశారు. అవార్డు అందుకున్న షమసుల్తానాకు సీనియర్ లెప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ నజీరుద్దీన్, వైద్యుల సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.

విద్యాభివృద్ధిని చూసి సీఎం జగన్‌కు మద్దతు పలకండి

- ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ఆత్మీయ సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, సమన్వయకర్త అనిల్ కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే గోపిరెడ్డి



టౌన్‌హాలులో హాజరైన వారితో కల్పలతారెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: గత ఐదేళ్లలో రాష్ట్ర విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న అభివృద్ధిని చూసి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉపాధ్యాయులు, అధ్యాపకులు మద్దతు తెలపాలని గుంటూరు, కృష్ణా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి, వైఎస్సార్ సీపీ పార్లమెంటు సమన్వయకర్త డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి భువనచంద్ర టౌన్ హాలులో నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకుల ఆత్మీయ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి, మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. సుమారు రూ.74 వేల కోట్ల వ్యయంతో మనబడి నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద లాంటి పథకాలు అమలు చేశారని చెప్పారు. ప్రభుత్వ బడిలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడంతో పాటు బైజ్యూస్, అంతర్జాతీయ ఐబీ కరికులం తీసుకొచ్చారని వివరించారు. మరో ఐదేళ్ల వైఎస్సార్ సీపీ అధికారంలో ఉంటే ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పునకు దోహద పడుతుందని చెప్పారు. 1998 డీఎస్సీ పోస్టులను భర్తీ చేశారని, ఉపాధ్యాయుల భవనానికి ఐదు సెంట్ల స్థలం ఇవ్వటం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలను ఖచ్చితంగా తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త, ముదిరాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఈఎం స్వామి, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషా బేగం ఖాజావలి, మదుకుమార్, చప్పల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'వరికపూడిసెల'పై ప్రతిపక్షాల కడుపు మంట

- ఎవరెన్ని నిధులు తెచ్చారో బహిరంగ చర్చకు సిద్ధమేనా..
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వెల్దుర్తి: వరికపూడిసెల ఎత్తిపోతలకు పూర్తిస్థాయిలో నిధులను సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కేటాయించి పనులు చేపడితే.. టీడీపీ నాయకులకెందుకు కడుపుమంట అని మాచర్ల ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం హనుమాపురం తండా వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఈ ఎత్తిపోతల పథకానికి 1996లో ఒకసారి శంకుస్థాపన చేశారని, ఆయన తనయుడు లోకేష్ 2018లో మరోసారి శంకుస్థాపన చేసినా.. పట్టించుకోకుండా రైతులను మోసం చేశారని విమర్శించారు. ఈ పథకం పనులు జరుగుతుంటే ఓర్చుకోలేని టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మానందరెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారని పిన్నెల్లి మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రూ.650 కోట్లతో జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లీనిక్‌లు నిర్మించామన్నారు. ఎవరి ప్రభుత్వంలో ఎన్ని నిధులు తెచ్చారో.. బహిరంగంగా చర్చకు సిద్ధమా అని..పిన్నెల్లి సవాలు విసిరారు. ఎన్నికలైన మరుసటి రోజు దేనికైనా సిద్ధమేనన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు చలమారెడ్డి, అలుగుమల్లి సంజీవరెడ్డి, పెద మల్లుస్వామి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్లపాటి గురుబ్రహ్మం, కోటయ్య, ఉప్పలపాటి జాని, మాచర్ల చిన ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక చేయూత

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- వైఎస్ఆర్ చేయూత పంపిణీ



నమూనా నగదు చెక్కు మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

క్రోసూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన అక్కచెల్లెమ్మలకు ఆర్థిక చేయూతనిస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మంగళవారం క్రోసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత నగదు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 14,520 మంది లబ్ధిదారులకు రూ.27.22 కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడారు. మాట ప్రకారం సీఎం జగన్ అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. ఆయన ఆలోచనలను ఆచరణలో పెడుతూ పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి లేదంటూ విమర్శ చేస్తున్న ప్రతిపక్షాలకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అధికారం కోసం వెంపర్లాడుతూ సీఎం జగన్‌పై తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు యుద్ధానికి దిగాయన్నారు. అంటే జగన్ ఎంత బలమైన వాడో ఆలోచించాలని ప్రజలకు సూచించారు. వెలుగు ఏపీఎం సలీం, యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, వైస్ చైర్మన్ దాసు, ఎంపీపీ పి.కోటయ్య, అప్పారావు, జెడ్పీటీసీ షేక్ జమీలా, షేక్ గఫూర్, సర్పంచ్ చందమామ, అప్పిరెడ్డి, కోటిరెడ్డి, రవి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లకు టెన్త్ సెట్–1 ప్రశ్న పత్రాలు



పోలీస్ భద్రతతో ప్రశ్న పత్రాలను తరలిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారులు

నరసరావుపేట: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సెట్–1 ప్రశ్న పత్రాలను జిల్లాలోని 127 పరీక్ష కేంద్రాలకు దగ్గరగా ఉన్న పోలీస్ స్టేషన్‌లకు మంగళవారం తరలించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు దీనిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పట్టణంలోని స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రత్యేక వాహనాల్లో పోలీసు భద్రతతో తరలించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్‌లు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌ల్లోని ప్రశ్న పత్రాలను ట్రంక్ పెట్టెల్లో భద్రపరుచుకొని, తాళాలు వేసుకొని జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. అనంతరం వాటి ఫోటోలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సెట్–2 ప్రశ్న పత్రాలను బుధవారం పంపనున్నట్లు తెలిపారు.

ఆడపిల్ల లేకపోవడాన్ని దురదృష్టంగా భావించాలి

మహిళా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ శివశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట: కంటే కూతుర్నే కనాలని, ఇంట ఆడపిల్ల కలగకపోవడాన్ని దురదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. ప్రకాష్ నగర్ షాదీఖానాలో మంగళవారం మహిళా దినోత్సవం యూటీఎఫ్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ప్రజాతంత్ర మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ శివశంకర్ మాట్లాడారు. మహిళ ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక హోదా, గుర్తింపు కలిగేలా అడుగులు వేస్తున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. మహిళలు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాల వైపు పయనించాలని ఆకాంక్షించారు. జిల్లా జీసీడీఓ డి.రేవతి మాట్లాడుతూ.. విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఆ దిశగా మహిళలు ముందుకు సాగాలన్నారు. ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఉద్యమ గేయాలు ఆలపించారు. మహిళా సంఘాల నాయకులు గద్దె ఉమశ్రీ, గుంటుపల్లి రజిని, యూటీఎఫ్ నాయకురాలు బాగేశ్వరిదేవి, గుంటూరు మల్లేశ్వరి, కేపీ మెటిల్డాదేవి, సీఐటీయూ నాయకులు ఆంజనేయ నాయక్, బాలోత్సవాల కమిటీ జిల్లా కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్సార్ కుటుంబం



చైర్మన్ రాతంశెట్టి, డీసీవో వీరాచారి నుంచి డీఏ ఉత్తర్వులు అందుకుంటున్న యూనియన్ నాయకులు

ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నరసరావుపేట : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులకు మేలు జరిగిందంటే అది వైఎస్సార్ కుటుంబం వల్లేనని ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి పొలిమేర వెంకటరెడ్డి, మువ్వా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానికంగా విలేకర్లతో మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సొసైటీల ఉద్యోగులకు దీంతో జీతాలు పెంపు, పీఎఫ్, గ్రాడ్యుటీ లాంటి సౌకర్యాలను కల్పిస్తూ 2009లో 151 జీవో ఇచ్చి, జాబ్ గ్యారెంటీ గుర్తింపును ఇచ్చారని గుర్తుచేశారు. అర్హత గల ఉద్యోగులను జిల్లా బ్యాంకుల్లో ఐదో తరగతి ఉద్యోగులుగా నియమించుకోవాలని అప్పటి సహకార శాఖ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. 2020 డిసెంబర్‌లో సొసైటీ ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని జీవో నంబరు 90ని సీఎం వైఎస్ జగన్ విడుదల చేశారన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 2,051 సహకార సంఘాల్లో పని చేస్తున్న 5,843 మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. తాజాగా అన్ని సొసైటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 138.30 డీఏ రేట్లను వర్తింపజేయాలని ఈ నెల 11న గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, మూడు జిల్లాల డీసీవోలు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. వైఎస్సార్ కుటుంబం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 5,843 ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నిండాయని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. జిల్లా బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, సీఈవో కృష్ణవేణి, డీసీవోలు వీరాచారి, నాగశ్రీనివాస్, రామారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

మహాక్షేత్రంగా చామర్రు వర్ధిల్లుతుంది

సచ్చిదానంద తపోవనం పీఠాధీశ్వరులు సచ్చిదానంద భారతీస్వామి



ప్రవచనమిస్తున్న సచ్చిదానంద భారతీస్వామి

అచ్చంపేట: గ్రామాల్లోని దేవాలయాలు జీర్ణోద్దరణకు గురికాకుండా ఆధునీకరించడం చాలా ముఖ్యమని, రాబోయే రోజుల్లో పవిత్ర కృష్ణానది ఒడ్డునగల చామర్రు గ్రామం మహాక్షేత్రంలా వర్ధిల్లుతుందని సచ్చిదానంద తపోవనం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంత భారతీస్వామి పేర్కొన్నారు. దేవాలయాల దశమ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండవరోజు సచ్చిదానంత భారతీ స్వామి పాల్గొని, భక్తులకు సందేశమిచ్చారు. చామర్రులాంటి కుగ్రామంలో ఉన్న దేవాలయాలను నూతనత్వం ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దిన నిర్వాహకులు అభినందనీయులన్నారు. శ్రీ వరసిద్ధి వినాయక, నాభిశిల, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, అభయాంజనేయస్వామి, పోలేరమ తల్లి దేవాలయాలను ఒకే రోజు పునరుద్ధరించి క్రమం తప్పకుండా పదేళ్ల నుంచి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తుండటంతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. గ్రామస్తులంతా సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని ఆశీర్వదించారు. వినాయక స్వామి ఎదుకోల ఉత్సవాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కల్యాణ గీతాలాపనలతో ఉత్సవాలు ఆద్యంతం రక్తికట్టించాయి. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. చివరి రోజు బుధవారం శ్రీ సిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.

సంక్షేమ రథసారథి జగనన్న

శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత



సత్తెనపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

సత్తెనపల్లి: సమాజంలోని అన్ని వర్గాలకు సంతృప్తికర స్థాయిలో సంక్షేమ పథకాలను అందిస్తూ, స్వాతంత్ర్య అనంతరం పరిపాలనపై సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం జరిగిన వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. వేడుకలకు పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి అధ్యక్షత వహించారు. ముందుగా నియోజకవర్గ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో పోతుల సునీత మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల సాధికారత కోసం ప్రతి పథకంలో వారికి ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రానున్న ఎన్నికలు చాలా కీలకమని, మహిళలు శక్తివంచన లేకుండా జగనన్నను గెలిపించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతుల సునీతను డాక్టర్ గీతా హసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసీ ఆధ్వర్యంలో మహిళలు సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఉపేష్, పక్కాల సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పార్టీ జిల్లా కార్యదర్శి డాక్టర్ మక్కెన అచ్చయ్య, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఎంపీపీ ఎలవర్తి పాటి షేక్ జైబూన్‌బీ, కౌన్సిలర్ లోకా కల్యాణి, కో–ఆప్షన్ మెంబర్లు తుమ్మల లక్ష్మీ సుజాత పాల్గొన్నారు.

నవరత్నాలతో బీసీలకు ఆర్థిక పరిపుష్టి



మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.మారేష్

తెనాలి: సోషల్ మీడియాలో ట్రోలింగ్‌లకు మానసికంగా ఎంత నరకయాతన అనుభవించి ఉంటే ఇద్దరు చిన్నపిల్లలను మరిచిపోయి గీతాంజలి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఎన్.మారేష్ అన్నారు. ఇంతగా వ్యక్తిత్వ హననానికి పాల్పడటానికి గీతాంజలి చేసిన తప్పేమిటని ప్రశ్నించారు. ఐటీడీపీ, జనసేన సోషల్ మీడియా ట్రోలింగ్‌కు మానసిక వ్యథకు గురై ఆత్మహత్యకు పాల్పడిన గొల్తి గీతాంజలి కుటుంబాన్ని మంగళవారం సాయంత్రం డాక్టర్ మారేష్, కమిషన్ సహ సభ్యుడు కుందుర్తి గురవాచారి, బీసీ, విశ్వబ్రాహ్మణ సంఘాల నేతలతో కలిసి పరామర్శించారు. అనంతరం డాక్టర్ మారేష్ మీడియాతో మాట్లాడుతూ, గీతాంజలికి జరిగిన ఘోరానికి బీసీ వర్గాలన్నీ దిగ్భ్రాంతికి గురైనట్టు చెప్పారు. ప్రభుత్వం అందించిన లబ్ధిని చెప్పటమే పాపమా? అని ప్రశ్నించారు. వాస్తవానికి రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలతో బీసీలు ఆర్థికంగా ఎదిగారని చెప్పారు. ఈ క్రమంలోనే లబ్ధిదారు గీతాంజలి ఆ విషయాన్ని సంతోషంగా చెప్పటం, కీచకుల్లా ఆమెపై సోషల్ మీడియాలో ట్రోల్ చేయటం హేయమైందని అన్నారు. గీతాంజలి మాట్లాడిన మాటల్ని వక్రీకరించి అసభ్య పదజాలంతో వేధించటం దారుణమన్నారు. కారకులు ఎవరైనా, వారి వెనుక ఎంతవారున్నా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీసీ కమిషన్ సభ్యుడు కుందుర్తి గురవాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ గీతాంజలి మృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించటం ఊరటగా ఉందన్నారు. బీసీ సంఘాలు ఐక్యంగా ఉండి ఇలాంటి దారుణాలు జరక్కుండా చూడాలన్నారు. ఏపీ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల విశ్వబ్రాహ్మణ సంఘీయులు ఉన్నట్టు చెప్పారు. గీతాంజలికి జరిగిన దారుణాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. పిల్లల భవిష్యత్‌కు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వేముల బేబీరాణి, జాయింట్ సెక్రటరీ బండ్లమూడి రోజారాణి, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి జక్కా శ్రీనివాసయాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంగలకుదురు సుశీల మాట్లాడారు.

ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడిగా డాక్టర్ భాస్కరరావు



డాక్టర్ భాస్కరరావు



డాక్టర్ స్వరూప్‌కాంత్

గుంటూరు మెడికల్: గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ గుంటూరు జీజీహెచ్, గుంటూరు వైద్య కళాశాల అధ్యక్షుడిగా జీజీహెచ్ పీడియాట్రిక్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ చందా భాస్కరరావు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జీజీహెచ్ శుశ్రుతాహాలులో మంగళవారం నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని యూనియన్ లు పెట్టినా అభ్యంతరం లేదన్నారు. ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘం కార్యదర్శిగా జీజీహెచ్ ఈఎన్‌టీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. స్వరూప్‌కాంత్, కోశాధికారిగా ఎనస్తీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. ఇందిరా ప్రియదర్శిని ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ అబ్జర్వర్ డాక్టర్ బాబ్జి శ్యాంకుమార్ మాట్లాడుతూ తమ సంఘానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్న ఇతర యూనియన్ నేతలు తమ సంఘ గుర్తింపు పత్రాలు, సభ్యత్వ నమోదు పత్రాలు బహిరంగంగా చూపించాలని సవాల్ విసిరారు. రాష్ట్ర విభజనకు పూర్వం సభ్యుల నుంచి వసూలు చేసిన రూ.3 కోట్లు ఇతర జమా ఖర్చుల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శైలజ, డాక్టర్ ఉప్పాల శ్రీనివాస్, ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, జీజీహెచ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మద్దు ప్రేమజ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.